ఐరావత చరిత్రము

అమృతకవి త్రిపురాంతక కవి విరచితము.

ఇది

పండితులచే పరిష్కరింపఁబడి

1934

చెన్నపురి:

కాడవస్ ముద్రాక్షరశాలలో ముద్రింపఁబడినది.

పీఠిక

కుంతీమహాదేవి యింద్రలోకములో నుండు నైరావతమును నోముట కర్జునుని బాణశక్తిచే సపరివారముగా దాని భూలోకమునకుఁ దెచ్చి సోము నోచుకొనుటయే యిందుఁగల కథాభాగము. దీనినిఁ బురాణకవియిలిలో నమృత కవిత్రపురాంతకుఁడు రచించెను. ఆతని దేశకాలములు నిర్ణయింపఁ దగిన సామగ్రి కానరాదు. పురాణకవుల కాలములో నతఁడుండియుండు నేమో యను సంశయము పొడముచున్నది అది యాంధ్ర కావ్యాభ్యాసము చేయఁగోరు బాలురకుఁ బ్రథమపాఠ్యము మనుటకు సందియము లేదు.

ఐరావత చరిత్రము

శ్రీరామ రామ రఘువర కారుణ్య సరోజనేత్ర కౌసల్యసుతా
భూపతి సేవితపదా రామచంద్ర ప్రభూ పాలా!

క. శ్రీవరగుణ జనమేజయ
భూవరుఁ డా భారతంబుఁ బొలుపుగ వినుచో
భావం బలరఁగ మఱియును
దా వైశంపాయనునకుఁ దగ నిట్లనియెన్. 1

వ. మునీంద్రా నా విన్నపంబు సేయు నొక కథాప్రకారంబు సవిస్తరంబుగా
వినిపింపవలయు నని జనమేజయుండు వినయసంభృత మానసుండై
వైశంపాయనున కిట్లనియె. 2

ఉ. అనఘ వరేణ్య నాదు చెవులారఁగఁ గౌరవపాండవేయవ
ర్తనములు సర్వముం బ్రకటితంబుగ మీకృప వింటి వైభవం
బున నల ధనంజయుండు సురపుంగవు దంతి పవిత్రికిం జలం
బునఁ గొని వచ్చి కుంతి వ్రతముం దగఁ జేసిన భంగిఁ జెప్పవే. 3

వ. అని యడిగిన జనమేజయునకు వైశంపాయనుం డిట్లనియె. 4

క. విను జనమేజయ ఘనుఁ డ
ర్జునుఁడు మహాద్భుతము గాఁగ సురకరి యిలకుం
ఘనభుజశక్తిం గొని వ
చ్చిన తెఱఁ గంతయును దెలియఁ జెప్పెద నీకున్. 5

మ. ధృతరాష్ట్రుండు మహార్ణవావృతధరిత్రీమండలం బెల్ల వ
క్షతఁ బాలింపఁగ భీష్మకారణమునం గౌరవ్యసంతానము లు
ద్ధతమాన్యుం డగు ద్రోణునొద్ద వివిధాస్త్రప్రౌఢవిద్యాప్రవీ
ణత శోభిల్లుచు హస్తినాపురి నఖండప్రౌఢితో నుండఁగన్. ౬

ఆ. కురువిభుండు భీష్మకుంభజబాహ్లీక
సోమదత్తవిదురసుబలముఖ్యు
బంధుజనులు గొలువ గాంధారితోఁ గూడి
యున్న యవసరమున నొక్కనాఁడు. ౭

శా. నీలాంభోధరవర్ణ దేహమును సుస్నిగ్ధప్రభాదండమున్
బాలార్కప్రతిమానపింగళజటాభారంబు యజ్ఞోపవీ
తాలంకారతయున్ మృగాజినము నొప్పారంగ నానాగమ
శ్రీలాలిత్యత బాదరాయణుఁడు వచ్చెన్ శిష్యవర్గంబుతోఁ ౮

వ. ఇట్లు విజయంబు చేసిన కృష్ణద్వైపాయనమునీంద్రునకుఁ గన్న కౌరవేశ్వ
రుండు సభ్యజనంబులు దాను ససంభ్రమంబుగా నెదురేఁగి సాష్టాంగ
ప్రణామంబులు చేసి యుచితాసనంబున నునిచి కుశలం బడిగి యర్ఘ్య
పాద్యాదివిధులం బూజించిన నతండు ప్రీతుండై యాతని
కుశలం బడిగి యెల్లవారలఁ గూర్చుండ నియోగించి యిష్టగోష్ఠీవినోదం
బులఁ బ్రమోదంబున నున్నయవసరంబున గాంధారీరాజనందన యమ్మ
హాత్మునకుఁ బునరభివందనం బాచరించి కరకమలంబులు మొగిడ్చి
యిట్లనియె. ౯

క. ఏమి వ్రతంబులు నోచిన
భామినులకు మేలు కల్గుఁ బరమమునీంద్రా

కామితవస్తుప్రద మగు
నామహితవ్రతము నాకు నానతి యీవే. 10
అనుటయు సమ్మహాముని ప్రీతచిత్తుఁడై
గాంధారి కిట్లను గారవమున
సాధ్వీ వినుము పుణ్యచరితంబు జనులెల్లఁ
గొనియాడి చేసెడి కులపవిత్ర
గౌరీసత్కారంబు నన్నదానము చేసి
ఘన వైదికోత్తములఁ గన్నదాన
వైభవమును గోదానదక్షిణసంపత్కారం
బగు రీతిఁ బ్రాహ్మణ కర్పణ మొనర
వ్రతఫలంబొసఁగను నోము నట్టి తెలుఁగు
మనుజులకు నెట్టు సిద్ధించు మానసీయ
యేవిధంబున నదియును జేయింపవలయుఁ
దగ నెఱింగించుమని సవిస్తరముగాఁగ 12
అని యడిగిన వ్యాసమునీశ్వరుండు సంతుష్టస్వాంతుండై యిట్లనియె.
అమరకరిఁ దెర నెవ్వరి కలరి గాను
కనకకలశాశముల మంట నసలత్త
మగుట యింద్రుని కర్పితం బొసవ నీవు
సుతులు దెచ్చిన మృత్తిక ప్రతిమఁ జేయ. 13
వివిధాలంకారంబుల
ద్విరజకరిం బూజ చేసి తెలిసి నగు భూ
దివిజాలకు నధకల్పోక్తిగ
నవిరళదానంబు లొసఁగు మతిమోదమునన్. 14

వ. అని యానతిచ్చి వేదవ్యాసమునీశ్వరుండు విశేషంబుం జనిన గాంధారి రాజవంశజన సుయోధనాదిసుతశతకంబు రావించుటయు వారు నతిమోదంబునం జనుదెంచి శిల్పికారణసమ్మతంబుల గొలిచి విపులపు లినిమితో గ్రామాంగ పై యున్న యావరణంబున గాంధారి యానతి వారల కట్టనియె. 15

క. అనఘుండు సత్యవతీసం
జనుఁ డైరావతము నోమ నానతి యిచ్చెన్
వినుఁ డిపు డది తేఁగలరో
ఘనముగ మృంత్తిను బ్రతిమ గావింపఁజనో. 16

ఉ. గొంతవమాట కియ్యకొని దృప్త పరాక్రమ జృంభమాణులై
యొండొరు మీఱఁగాఁగ వేగి యుబ్బున దాఁటుచుఁ గ్రోల్పెవారలు మిక్
కండదుష్టై సుయోధనుఁడుఁ దమ్ములు పోచిరి మంటి మృద్దలా
ఖండలదంతిఁ జేయుటకు దా మొకపర్వత మంత బ్రేల్చిడిరా. 17

వ. ఇట్లు కొనివచ్చి యామృత్తిక శిల్పిజనంబుల రప్పించి యాఘిక్రించి నా
వశ ప్రతిమాకారంబు సాంగోపాంగంబుగా రచియింపం దిర
మింపవలయు నని వారును గజాకుగలత్వంబు పోలని విచిత్ర
చిత్రితోదంతంబులును మండితోద్దండశుండంబులును నాకా
సుధాకరప్రభావంతంబు అగు చతుర్దంతంబులుగా నైరావతంబు సాం
గోపాంగంబుగా రచియించి దానిపై పసిండిపల్యంబు పెట్టి నవరత్న
ఖచితం బగు కనకనూత్రావలంబంబులు పరిష్కృ ఘంటికాసంగతిం
బమర్చియు నానావిధ భూషణజాలంబుల నలంకృతంబై యలంకార
శోభితంబై ప్రతిమాకారంబున గజతొండలంబు ననుకరించుచు సకల
జనంబులకు నానందకరంబై శోభిల్లినం జూచి సుయోధనుం డంత

పుణ్యంబు సకలంబు జని యైరావతాకార చాయ పత్రం బద్యుత్త్ర వ్రతంబు
సేయు నిజభాగ్యంబు సేయుము మనన్నారా. 18

కనకరత్నసంయుత గాంధారి మంగళ
  స్నానార్థము మేలివస్త్రములు గట్టి
స్నానమున ఘనసార మిళిత పూజింపన
  ఘనవిలేపనములు గనకరత్న
భూషణాలంబుల బుష్పదామకములు
  పట్టియుంచి పసిండిమండలము నెక్కి
పుణ్యాంగనాజనంబులు వెంట రాగను
  వైరావతంబుకై పోవ కనుగు దెంచి

సకలతాశ్రీకరత్నప్రతాపామరము లిరుంగ
సమితకళ్యాణవివిధవాద్యములు మ్రోయ
సంభ్రమంబున భేరులు సందడింప
[illegible] విప్రవాస్తులు సొలంగ [illegible]. 19

అప్పుడంబున సేవించి యందువారు
[illegible] పుష్ప పత్రిక శ్రీతి మండలము దగ్గ
చేరి [illegible] కృత్యముంబు చేసి [illegible]
[illegible] ంబులను [illegible] రాజ పూజ సమర్పి. ౨౦

సురగిరి [illegible] ం దని
సిరిపురిలోఁ గలుగు పుణ్యకాంతలఁ బిలువఁగ
బరికారపులం బంపెను
వరవర రక్షింప సుబలసంపన్న శ్రీలిక ౨౧

క. బాలురు మీరలు పొందుఁడు లో
పాలుఁడు గిరి కరి వీర వంచలఁబడి యిట్టి
లీల నభాగ్యపుఁగూటికిఁ
బాల్తైతిమె యిదిగాయు నొక్క ప్రియసుతై సమానం. ౩౪

ఆ. అనుచు వెచ్చ నూర్పు లొయ్యగ శోకంబున
బాష్పపూర్ణనయనఁ బాలఁజూచి
యిట్టు లనిరయోఁ గ్రీడి నెట్టిన ప్రసవిత్రి
మాణమానచిత్త మాన్యుఁ డగును. ౩౫

క. తనసుతుల నూగ్రగఁ గనా
డగు మంటనా నిజము నేయుటకు జాలి గటం
చు నధిక గర్వమున సుబల
తనయ నినుం బిలువకున్నఁ దగ నేమి యగున్. ౩౬

వ. అది యెట్లంటేని నాప్రతాపాతిశయంబు వినుము.

శా. అంభోజప్రభవాచ్యుతేశులు మదీయస్ఫారవాగ్గర్వసం
రంభంబుం దగఁజూచి మెచ్చరిపు దుర్వారుండనై నేర్పునం
గంధాద్రిత్రిదశాంగనాసురభిముందార ప్రభావంబుతో
జంభారాతిగజంబుఁ దెత్తు భవదైశ్వర్యం బవార్యంబుగన్

సీ. దశకంధరుఁడు తొల్లి తమతల్లి కైకేశి
వ్రతము గావింపంగ మతిఁ దలంచి

ఘనశౌర్యుఁ గైలాసవాసు నాకళించి గెల్చిన
నతని సత్వమునకు హరుఁడు మెచ్చి
తనపురంబునఁ గల్గు ఘనవస్తుకోటు లిం
తని కిచ్చి పాశుపతఁ దివ్యాస్త్రంబు
గావించె ననుట ప్రసిద్ధంబుగా నింక
నజ్ఞాతవాసంబున నేను నగరపురము
నందుఁ గలకంచుకులను నేను నమరగజము
నిలువ గొనివచ్చి నేనే నేనే విచ్చువారిని
నీయనుగులాన నేనున్న నేఁడు మొదలు
శస్త్రసన్యాస మొగి నేను జేయువాఁడ. 38

క. అని వీరావేశంబున
ధను వప్పుడ యెక్కువెట్టి తద్జ్యానాదం
బున దిక్కు లదరువ సింహ
ధ్వని చేసి ధనంజయుండు దుదగ్రస్ఫూర్తిన్. 39

మ. హరివేగం బగ లేఖ వ్రాసి పటుదివ్యాస్త్రంబునం గట్టి స
ద్గురువుం భక్తివలంచి యగ్రజునకుం గుంతీమహాదేవికిన్
వరుసన్ మ్రొక్కి యనుజ్ఞతోడ నమరావాసంబుపై బోని స
త్వరితోత్సాహత నేసె నింద్రుని సభాస్తంభంబు లక్ష్యంబుగాన్

మ. పగిలెం దిక్కులు భూతధాత్రి వడఁకెన్ బాతాళలోకంబు చె
ట్టుగ ఘోరార్తి బ్రహ్మాండమెల్లఁ గలంగెన్ దుల్లెన్ మహా
క్ష్మాభృత్తతుల్, నాగిలెన్ బన్నగరాజమూర్ధముల వెన్నెల్
దిక్కులున్ మ్రొగ్గె బో, తగిలెన్ గోత్రధరాధరంబులు
భయం బందెన్ సురజ్యేష్ఠుఁడున్ 41

వ. ఇట్లతిభయంకరాకారంబున నద్వితీయశీఘ్రగామిబాణంబు శతముఖు నాస్థానసభామండపాభ్యంతర స్తంభంబు పెట్టింబుగాఁ గొట్టిన నట్టిదట్టంపుఁబ్రమోత బహుళనిర్ఘాతపాతంబుసంభవంబు నొందిన నందుఁ గొలువున్న సురకిన్నర గరుడగంధర్వ యక్షరాక్షస సిద్ధ విద్యాధరాదులు భయభ్రాంతికలితచిత్తులై నివ్వెఱఁగందియున్న సహస్రనేత్రుండును భయకంపితగాత్రుండై యుక్కుసక్కి రొక్కిం తతడవునపుం దెలిసి నలుదిక్కులు పరికించిచూచి తమ సమీపస్తంభ లగ్నంబైన శరంబును శరాగ్రంబున నున్నతత్పత్రికయుఁ గనుంగొని యాశ్చర్యమగ్నమానసుండై యంపఱ పెంపంబులు డిందుపడం జేసి యాకారంబునం దగుమాటలాడి యాలేఖ తమ మంత్రిచేతి కిప్పించిన నాతఁడిట్లని చదివె గంభీరస్వనంబున.

శా. స్వస్తి శ్రీమదమర్త్యలోకపతికిం జంభాసురారాతికిం
ధ్వస్తారిప్రకరుండు క్రీడి శరవిద్యాశాలి పుత్త్రేరఁగాఁ
బ్రస్తావం బగు లేఖ కుంతివ్రతముం బ్రఖ్యాతిఁ జొందింప మీ
హస్తిశ్రేష్ఠము మాకు నీవలయు సత్ప్రీతి సంధిల్లఁగన్.

సీ. ఐరావతముతోడ నా పారిజాతమ్ముఁ
గామధేనువును జింతామణియును
రంభాదు లగు నప్సరః స్త్రీలు మఱియును
నమరావతీపట్టణమునఁ గలుగు
దివ్యవస్తువులును దేవగణంబులు
హస్తినాపురమున కనుపవలయు
వైభవం బొప్పార వ్రతము సేయించిన
ముఖునాఁడె పుత్త్రుండు మగల ఘాని

నీవు సుతుఁడవు నన్ను మన్నించు వేడ్క
సేయుము మది సేయ వేలియు వేయుము నేల
యెవ్వ రడ్డంబు వచ్చిన నిక్షణంబ
యెల్ల భంగులఁ గొని తెత్తు నింత నిజము. 44

ఆ. అనియు లేఖఁ జదువ విని సురాధీశుండు
కటము లదురువఁ గ్రోధ కంపితాధ
రోష్ఠుఁ డగుచు భీషణోక్తుల నిట్లని
పలికె నెల్లవారు బ్రమసి నిలువ. 45

క. చూచితిరే నరుగర్వము
గోచరమే యెత్తు కెత్తుగొని నన్నే తనకు
దోఁచినవి పనులు సేయఁగఁ
నీచక్కటి నున్నవాఁడ నే నింద్రుఁడ నే. 64

క. ఏ నెక్కడ తా నెక్కడ
యే నెక్కుడు నట్టిపట్టు నేనఁగు నడుగన్
దా నెంతవాఁడు తెమ్మని
మానవుఁ డఁటె పనిచె దురభిమానము పేర్మిన్. 47

ఆ. బిరుదుమాటలాడి ప్రియములు పచరించి
సుతుఁడ ననుట యెంత చులకఁదనము
నక్క దుడ్డు పెట్టి శరణార్థి యగు నని
యమర యర్జునుండ యాగడీఁడు. 48

ఉ. పుట్టరె తొల్లి భూపతులు భూరిపరాక్రము లెందఱేని యుం
డిట్టుల నైన మానవు లనేకులు పుట్టరె యెందు వారిల్లో

నిట్టి యమానుషంపుఁ బను లెవ్వరు సేసిరి యింతకుఁ జెప్పఁగాఁ
జిట్టలు నేఁడు మీఁ డిటులు సేయ జగద్విపదేత మౌగయా!

మ. త్రిదశావాసులకుం బరాభవము సంధిల్లంగ వేఁగయ్యెఁ బో
యిది గాదేని తలంచి చూడ మనుజుం డిబ్బంగులం దివ్యసం
పదలెల్లం దనయున్నతావునకుఁ గప్పం బుచ్చి పుత్తెమ్మనన్.
మఱిలెక్కింపక యిట్లు సేసెఁ బటుబాణప్రౌఢి హుంకారుఁడై.

వ. అని పల్కి క్రోధరసాయత్తచిత్తుండై యాక్షణంబ పురుహూతుండు.

జీమూతవ్రాతంబు రావించి మీర లరిగి గర్వాంధస్వాంతుండైన కౌంతేయమధ్యమునకు నివాసంబైన వారణపురం బనివారణంబుగాఁ జుట్టిముట్టి కల్పాంత సముద్రోద్రేకంబుగాఁ జేర్చి యేకవింశతి వాసరంబులు బహుళనిర్ఘాత పాతాభీలంబుగ నప్పురంబు వప్రాట్టాలక సౌధభవనహర్మ్యగోపురద్వారతోరణ సహితంబుగాఁ బాడు పడంచి ముంచి సమస్తజీవులం గాలించి రంపఱెండు సేయుఁ డెలుంగు చూచుకొంచు మనుటయుఁ బత్నభామధ్యంబున సత్యాసత్యవాదుం డైన నారదుండు దరహసిత వదనారవిందుం డగుచు నాఖండలున కిట్లనియె.

ఉ. ఏమి సురేంద్ర యర్జునుని నెవ్వరిగాఁగఁ దలంచి తింబుజ
స్తోమము నంపఁజూచెదవు శుక్రుఁడు దాన నుదగ్రుఁ డప్పృథా
ద్ధామబలాఢ్యుఁ డప్పృథవిధస్ఫురితోజ్జ్వల దివ్యబాణవి
ద్యామహనీయుఁ డన్నరుఁ డహంకృతిమైరసు శిక్షకుండిలన్.

మ. నిను మార్కొంపను నాటినట్టిగద మాకిల్కి [illegible] వ్యాజగా
ననఘా యున్నాఁడుఁ దాఁకిఁగా శిలుచు నీదుమాలంబుఁ జాలించుమా,

కని తీరంబులు చాలు నేమిటికి ధారా ప్రాతమాల్ చాలు నే
వినిపింపంగ నతండు వేఁడినవి యీవే యింద్ర వేవేగమున్.

మ. నరనారాయణు లాదిమూర్తులు జగన్మాన్యప్రభావోన్నతుల్
ధరణీభారము మాన్పఁ బూని మనుజత్వం బందినా రిప్పుడా
నరుఁ డీయర్జునుఁ డిట్టులయ్యురువురున్ సంగ్రామరంగంబులోఁ
బరిమార్పం గల రింతమీఁద బహుళప్రత్యర్థి పృథ్వీశులన్.

వ. అని మఱియు

క. శూరమహీపాలకవరి
వీరులఁ బలువుర వధించి వీయశ్రీ లిం
పారఁగ నీ కెంతయు నుప
కారము సేయఁగల రింద్ర కను మిటమీఁదన్. 55

శా. కావున నెన్నిచందముల నైకొనుమా ప్రకటోక్తి పాండుభూ
త్రివరపుత్రునార్తి డగఁ దీఱుట మేలగు నాకుఁ జూడఁగా
నావుడు నట్ల కాక యని నారదుపంపునఁ శార్ఙ్గపేర నా
కేశవిభుండు లేఖ యిడి తీవ్రమె పంపెఁ బ్రచండనామునిన్.

వ. పనిచిన ఖేచరుండరిగి పాండవమధ్యముఁ గాంచి యింద్రుపం
పునఁ దనవచ్చినట్టివిధముఁ బ్రకటంబుగఁ జెప్పి లేఖ యి
చ్చిన నతఁ డగ్రజానుజవిశిష్టజనంబులుఁ దాను నుండి ర
మ్మని కరణంబుఁ బిల్చి ప్రియమారఁగఁ బత్రికఁ జేతికిచ్చినన్.

ఉత్సా. శ్రీమదఖిలలోకనాథుఁ [illegible] రాముఁ గన్నపుత్రుఁ
భీమ [illegible]

ద్దామజలజాక్షు చటులామిత పరాక్రమాఢ్యు
శ్రీమహితుఁ డింద్రుఁ డభిరామమును దలిర్పఁ
సోమకులవార్ధిహిమధాముఁ డగుపార్థునకు
నేమమున బత్రిక మహామహిమ మీఱఁగా
వ్యోమమున నుండి దగభూమికి బనంపడియె
నీమది దలంచినవి నోమునకు నిత్తుఁగా. ౫౯

ఉ. అని చదువంగ లేఖ విని యగ్రజుఁ డయ్యుమగేంద్రు సూనుతో
ననిమిష మహేంద్రుపంపు వినయంబునఁ గైకొనువాఁడ నేగు న
వ్వనజభవాచ్యుత ప్రమథవల్లభు లెంతయు నిచ్చ మెచ్చగా
ఘనతరతీవ్రబాణమునఁ గట్టుదు మన్నను మిన్నుముట్టఁగన్.

వ. ఇట్లొనర్చిన దివ్యసోపానంబుల వెంట నైరావతపారిజాత చింతా
మణి సురభి ప్రముఖ దివ్యవస్తునిచయంబులును నప్సరోనితంబినీకదం
బంబులును నరిచి ప్రవర్తించుటను మదీయవాంఛితంబు నేరవేరునట్టుగఁ
గాని నాటికి మీఁద నెట్లగు తానెఱింగెడుఁగా కేమి నీవు పోయి
రమ్మనినఁ బ్రచండుం డరిగి యాఖండలుం గాంచి తాఁ బోయివచ్చిన
తెఱంగును నయ్యుధిష్ఠిరానుజుండు డాసిన గరిష్ఠవాక్యంబులను
జేటువడ విన్నవించి నతండు నారాయణసఖుండు నమానుషచరిత్రుం
డగుటం జేసి మాననీయుండగునని పురందరుండు పరమానందంబునం
బొంది యంగీకరించి తదనంతరంబ ౬౦

క. అవిధ మంత్రముఁ దెలియఁగ
దేవనదీసూనునకును ధృతరాష్ట్రునకుం

భూవర ధర్మజుఁ డెఱుంగం
గా వినిపింపఁగఁ బద్మాక్షి నైకొని యొలమిన్. 61

క. నానాదేశంబుల గల
భూనాథుల నెల్ల దంతిపురి కరుదేగం
గా నియమింపఁగఁ జారులఁ
గానికములఁ బనిచె ధర్మపుత్రుం డెలమిన్, 62

వ. అట్లు పనుచుటయు, 63

మ. అమితస్యందనవారణాశ్వభటసైన్యానీకముల్ గొల్వ భూ
రమణుల్ వచ్చిరి హస్తినాపురికి విభ్రాజిల్లి దత్తైన్యభా
రమునం బెల్కుటి దిగ్గజాహికిటికూర్మశ్రేణి యూటాడ న
య్యమపుత్రాగ్రనిలయార్జుల్ తెలుప నిత్యానందముం బొందగన్. 64

క. గంధామర పుష్పంబులు
తెం గుండును కుంతి నోచ నేగతి వచ్చున్
బొందుగ నాపుష్పంబుల
కందువ మున్నెఱుఁగ భువిని గలవో లేవో. 65

వ. అను మనస్సంశయంబు పెద్దయుం బ్రొద్దు విచారించి లంకానగరం
బునం గలవని విచారించి నిశ్చయించి, 66

ఉ. శ్రీ మహనీయదైత్యకులశేఖరుఁడైన విభీషణుండ సం
గ్రామయశోవిలాసుఁ డరిరాడ్భయంకరమూర్తియైనసు
త్రామసుతుండు క్రీడి విదితంబుగ బంపిన లేఖ మాకు గం
ధామర పుష్పముల్వలయు దానవనాయక పంపు పెంపునన్. 67

గీ. అనుచు దా నొక్క శరమున నంటగట్టి
యేపు దీపింప గాండీవ మెక్కువెట్టి
బాణ మరివోసి లంకపై బాఱ నేసి
జలధి యంతయు గడుభీతిఁ గలఁగఁబఱచె. 69

క. ఊర్జితులు రాక్షసేంద్రులు
నిర్జితు లగుచు భీతి నిగుడుచు నంతన్
సర్జన నేసిన బాణము
గర్జిల్లుచుఁ గొలువు మేచకంబు గ్రక్కెన్,

వ. ఇట్లనంతరం బావిభీషణుం డును మేచకంబున నాటిన శరంబుం జూచి
యత్యాశ్చర్యహృదయుండై యాయున్న పత్రికఁ దనకరణంబుచేతఁ
జదివించి సంతోషించుకొని కొలువుగలయం దనుంగొని. 70

ఉ. ఆమనుజారి మూఁడ్కొ నలిపి స్త్రయుమానిది యిట్టిసాహసం
బీమహి యేలువారలకు నేయఁగమందును లేదు నీఁడు శ్రీ
రామసమానుఁడౌ ననుచు రాక్షసవీరులదిక్కుఁ జూచి కెం
దామర లర్థి దేఁబనిచె దానవనాథుఁడు తత్క్షణంబునన్. 71

ఉ. ఏలినవానిపంపునను నేపున దైత్యులు వోయి పుష్పముల్
చాలినయన్ని గోసికొని సాగర మంతయు దాఁటి లావునన్
వాలినయట్టి దానవులు వాసవనందనుమందిరంబులో
దాలిమితోడఁ జొచ్చి నరు డక్కఁగ నేరి కదృశ్యవేషులై. 72

క. కెందామర లాయర్జును
మందిరమున నుంచి మగుడ మనుజాశను లా

చంపమున లంక కరగిరి
పొంపుగ గాండీవిమహిమ పొగడుచు వేడ్కన్. 73

ఉ. శ్రీమహనీయముఁ దన్ను సంగను చెచ్చెరఁ దెచ్చినవానిఁ గంటి కెం
దామరపుష్పరాశి గని తద్దయు నచ్చెరువంబుతో డుత్క-
గామునుదాహహారుఁ గలకంఠులు బూజలొనర్పఁ గంటి నా
నోము ఫలించె నంచు మది నానొ్కను వేడుక సంతసిల్లఁగన్. 74

ఆ. సవ్యసాచి యపుడు జననినోమునకుఁ దై
దివిజు లభినుతింప దివికి భువికి
నంప తెరువు గట్టి నైరావతముఁ దెచ్చె
నద్భుతంబు మాకు నని తలంచి 75

వ. ఇట్లు వచ్చిన రాజనందనుల కెల్లవం ధర్మనందనుం డార్యోచితంబుల సంభావించి తగునివాసంబుల నిడియించి మజ్జన భోజనాది కృత్యంబులు నిండింప సర్వజనంబుల నియోగించి మహామూర్తి కౌనుమతంబున నొక్క శుభదినం బంగీకరించి పురం బలంకరింపఁ బంచిన,

సీ. కమ్మగొజ్జఁగనీటఁ గస్తూరి మేదించి
యలికిరి వేదికాతలములఁ బెల్ల
ముసమొప్పఁగా నానాముత్తియంబులు గూర్చి
వెలయంగ ముగ్గులు పెట్టి రెలమి
భాసురకనకరంభాస్తంభములు పూన్చి
రమరంగ మణితోరణములు గట్టి
చిత్రపట్టాంశుకశ్రేణిఁ గల్పవములు
గట్టిరి విపణిమార్గముల నెల్ల,

గములకప్లూర కేళకక్రముకసాల
శోభితంబుగఁ గరిపురి చూడ నొప్పెఁ
బ్రజల కెల్లను గన్నులపండు వగుచు
చూడఁజూడంగ సురపురి జోడువగుచు. 77

వ. ఇవ్విధంబునఁ బురం బభినవళృంగారం బయ్యె నప్పు డద్దు
నందు,

క. లాలితగంధాక్షతపు
ష్పాలంకారములవలన ననిళము విజయు
శ్రీలను నెల వైనధను
ప్శాలను సేతెంచె నధిక సంరంభమునన్. 79

శా. సంతోషంబునఁ జూచురాజులకు నాశ్చర్యంబు దీపింప ని
శ్చింతాత్ముం డయి యగ్రజన్మజననీశిష్టాగ్రజన్మాళి క
త్యంతప్రీతి నమస్కరించి మది బ్రహ్మాజ్ఞాక్షభూతేశులన్
గుంతీసూనుఁడు నిల్పిపుచ్చుకొనియెం గోదండముద్దండుఁడై. 80

వ. ఇవ్విధంబున. 8?

మ. విలుఁబీలంగొని యెక్కువెట్టి ఘనమౌర్వీరావముల్ దిక్తటం
బులు భేదింపఁగ నస్త్రసంతతి నభోభూభాగమధ్యంబునన్
లలి సోపానవిభూతి గట్టె ఘననీలం జూచుభూపాలపం
క్తుల కత్యంతపు టద్భుతంబొరవఁగా దుర్దాంతవోర్దర్పుఁడై.

క. మొదల లను నొక్కటి పదియై
పది నూ అయి నూఱు వేయు పదలక్షలునై

పదికోటు లర్భ్బపములై
తుది నగణితమై కిరీటితూపులు నిగుడెన్.

క. కరిపురిబహిరంగణమును
సురపురివప్రంబుఁ దాఁక సోపానచయం
బరుదుగ నరుఁ డొనరించెం
గరశరకుశలత్వములు వొగ డ్తకు నెక్కన్.

మ. జనవర సవ్యసాచి శితసాయక హేతిని తాంతవేగసం
జనితమహోసువేగమునఁ జవ్వనఁ గూలెఁ గులాద్రు లబ్ధు లె
ల్లను బరిఘూర్ణమానవికలత్వము వొందెఁ బయోజమాలిక
ల్దునిసె దిశాతలంబులొందుగంబడి పాతుకలంగె లోకముల్. 85

ఆ. సురలు వెగ్గడిల్ల సురవిభుఁ డాశ్చర్య
జలధిఁ దేలి సవ్యసాచిబలము
చూచి యాత్మ మెచ్చి సురలతో నున్నది
క్ష్మాలవరులతోడఁ బలికె నెలమి, 86

చ. మును కపిసేనతోడుగ సముద్రముః గొండలచేత సేతుబం
ధన మొనరించు పెంత రఘునాథుఁడు నేఁడు కిరీటిచూసరు
ల్గనుగొనుచుండ బట్టబయలం బలుచిత్రము గాఁగ బాణబం
ధన మొనరించె మిన్నునకుఁ దాపలుగట్టి జగత్ప్రసిద్ధికిన్. 87

ఉ. కావునఁ బార్థువాంఛితముగ్రకన్కననిచ్చుట యుక్తమంచునై
రావతదంతి నచ్చటికిఁ లాఁబనుపం జగువారిఁ బంచె న
ద్దేవవిభుండు వారుఁ జని దిగ్గజరాజు నలంకరించి నా
నావిధచిత్రపత్త్రపుష్పగచనాగరిమం బొనరించి రిమ్ములన్. 88

వ. మఱియు బహురత్నఖచితస్ఫురితాభిరామంబైన హాటకపల్యాణంబును గండస్థలోద్భూతదాన ధారామోదాంధభ్రమన్మధుకర ఝంకార ప్రవర్తమానలలిత కనక ఘంటికా సహస్రంబును శరజ్జీమూత కలధౌతచంద్ర చంద్రికాప్రకాశంబైన చమరవాలజాలంబును నవవసంతాభినవ పరిమళవికచాయమాన సప్తచ్ఛద ప్రసూనదామంబును వివిధప్రకారంబుల శోభితంబుఁ జేసి యభ్రదంతావళిం బాంకండలు సాష్టాంగనమస్కారంబునకుం దెచ్చుటయు నతండు గనుఁగొని తన నయనాబ్జసహస్రంబు నెలమిం బొంద నమరపురవర కాంతాజనంబులును తుంబురు నారదాదులును-

తే. కామధేనుచింతామణి కల్పకములు
గరుడగంధర్వ యక్షకిన్నరగణంబు
సిద్ధవిద్యాధరాసుర శ్రేణి నెల్ల
నమరకరితోడఁ గరిపురి కమరఁ బనిచె.

చ. పనిచిన నాక్షణంబ సురపాలకు నాజ్ఞ వహించి వేడ్కఁ నె
క్కొనిన శతమన్యుఁ డన్య సురకోటులు గొల్వఁగ నభ్రదంతి య
త్యనుపమలీల వచ్చె విజయాస్త్రనిబద్ధవిశుద్ధమార్గమం
దనఘమహాద్భుతంబెసఁగ హస్తిపురంబున కక్రమంబునన్.

ఉ. అంత నజాతశత్రుఁడు నిజానుజవర్గము బంధుకోటులన్
శాంతనవాంబికేయకలశప్రభవాదులు దాను నెంతయున్
సంతస మంది ఫాలతల సంగతిఁ జేసిరి మోడ్పుసేతులం
తంతలఁబూయ మున్ సురగణావళికిం బులకాంకురాంగులై

ఆ. అప్పుడు భూతలమున కవతీర్ణమై పుర
బాహ్యమున నిలిచె సుపర్వసమితి
విజయుఁ డరిగి యట్టి వృత్తాంత మంతయు
విన్నవింప దల్లి వెఱఁగు నొంది. 93

మ. విజయుం గౌగిటఁ జక్కఁ జేర్చి త్రిజగద్విఖ్యాతిగా నేఁడు పాం
డుజనాధీశ్వరభోజవంశములు రెండుఁగన్ బావనం బయ్యె నీ
భుజసత్త్వాతిశయంబుచే ననుచు సబ్బుం బ్రేమయుం గుంతి కా
త్మ జనింపన్ వ్రతమాచరించుటకు నుత్సాహంబు శోభిల్లఁగన్. 97

క. బహువిధ పుణ్యజలంబుల
విహితస్నానంబు సేసి తెలయ దుకూలో
ద్వాహం బొసఁగుచు బుణ్యాకాంతా
సహగతి గాంధారికడకుఁ జని వినయమునన్. 95

వ. అంత కుంతి గాంధారియొద్దకుం జని యద్దేవిపాదంబులకుఁ బ్రణామంబు
సేసి కరకమలంబులు మోడ్చి 86

క. తెచ్చె సురేంద్రునికరి వి
వ్వచ్చం డీదె నేఁడు దివ్యవస్తుచయముతో
నచ్చటికి నోము నోమఁగ
విచ్చేయుం డిపుడు మీరు వేగం బనినన్. 97

క. తొలుతఁ బిన నోఁచునప్పుడు
తలపక యున్నట్టి బిలుఁపినమును మదిలోఁ

దలఁబోసి సుబలనందన
చెలియల నే నాను వ్రతము సేయుమునీవున్. 98

సీ. అనిన గుంతి సుబలతనయతో బేదల
మని తలంచియు రాక యునికి దగునె
జనులు మృత్తికఁ జేసికొని నోమ నైరావ
తము దెచ్చు టది పేదతనమె యనిన
నత్తేజమునకు నీ వర్హురాలవు గావె
నీపట్టిఁ బార్థు మన్నింపరాదె
యనిన నైనను నోమునప్పుడు ప్రియమున
నేను నిన్ బిలువమి నింతపుట్టె

నట్లు గావున దాను బొమ్మనఁగ నపుడు
పాండుభూపాలుసతి యొండు పల్కులుడిగి
చనియె గంగాతనూజాతు సదనమునకు
వినయమును సంభ్రమంబును వెనగొనంగ. 99

వ. అట్లరిగి విదురసహితుండై యున్న శాంతనవు పాదంబులకుం
బ్రణమిల్లి తాఁ బోయి సుబలతనయతో నాడినమాటలను దదీయ
భాషణంబులును, 100

చ. తెలియఁగ విన్నవించుటయు దేవనదీతనయుండు సాధ్వి నీ
పిలుచుట లెస్స యీవ్రతముప్రీతిదలిర్పఁగఁ జేయుచుండి య
బ్బాలతియ యుండనిమ్ము మణిభూషణముల్ కనకాదు లెల్లవి
ద్భులవిడి నీవు నైకొనుము సమ్మతిసేయుము దానధర్మముల్.

వ. అని పల్కి మందాకినీనందనుండు పరమానందంబునం బొంది
బాహ్లీక సోమదత్త ధృతరాష్ట్ర కృపాచార్యాది మిత్ర గురువర్గం

బును దండనాథభటనికరంబులును సత్సేవాలోకనోత్సుకులై వివిధదేశాధీశ్వరులలో నడసఁ గనకరత్నమయాందోళికారూఢ రైయున్న కుంతీమహాదేవి ముందిడుకొని భేరికాంస్యకాహళ వేణువీణాది మంగళవాద్యంబులు మెఱయఁగ వివిగాయక వందిమాగధ పాఠకస్తోత్రంబులు సెలంగ వేత్రహస్తు లెడనెడ గండడిఁ జెలంగ మందయానంబునం బురంబు నిర్గమించి బంధుర సుపర్వగంధ సింధురం బున్నయెడకుం జనుదెంచె నయ్యవసరంబున, 102

చ. లలిత సుగంధపుష్పసమలంకృతి నొప్పుచుఁ గుంకుమచ్ఛటా కలితశరీరముల్ మెఱయఁగా మణిభూషణ చారువస్త్రముల్ పొలుపువహించి యచ్చటికి బుణ్యసతీనివహంబు వచ్చెనిం పులు దళుకొత్తఁ బాల్కడలిపుత్రివిలాసపు మూర్తులోయనన్

సీ. మదనాంబకంబులు మగమీల బెళుకులుఁ
గలిగెడు నిడువాలు గన్నుఁగవయు
హిమకరబింబమ్ము హేమదర్పణములుఁ
దెగడంగఁ జాలిన నగుమొగములు
నిందిందిరంబులు నింద్రనీలంబులుఁ
గుఱుచ సేయఁగ నొప్పు కుంతలములు

నసదు శాండీగలును సైకతంపుఁగటులు
గలిగి చూడ మనోహరాకార లగుచు
సరవిఁ బురవార కామినీసమితి సెలఁగెఁ
దరళకలకాంచి నూపురధ్వనులు సెలఁగ.

నత్యంతదర్పసుందరం బగుచు మందయానంబునఁ బురంబుఁ జొత్తెంచుచుండ. 111

చ. పాలఁగుల కప్రయోజకపుఁ బుత్రులు గాఁ బ్రియురు నేల చాలఁడే
బలవదరాతి భంజకుఁడు పార్థునిఁబోలు కుమారుఁ డొక్కరుం
డలఘుఁడు వీఁడు పుత్రుఁ డగునట్లుగ నేమితపంబుచేసెనో
యులఁ దొలిమేనఁ గుంతి జగదేకమహోన్నతిఁ గాంచె నెంతయున్.

వ. అని కొనియాడుచు సకలజనానందకరంబుగాఁ గనంగొనుచు నుండి
రాసమయంబున. 113

క. కరిపురి సురపురి తరుణులు
వరలావణ్యాను లనొక్కవరూపై యున్నన్
నరసురనికరం బెఱుకను
సరియై భేదింప దనిమిషత్వము కతనన్. 114

గీ. ఇవ్విధంబునఁ బురమున కింపు మీఱ
వచ్చి నిల్చిన తద్ద్వారవరమునందు
నిలిపి యైరావతము డిగ్గి నలఁత లెలమిఁ
గొలువ నభ్యంతరమునకుఁ గుంతి యరిగె. 115

క. సకల నరపాలకాంతా
నికరంబుల నాదరమున నెయ్యంబున వీ
డుకొలిపెఁ బౌరపురంధ్రి
ప్రకరంబును బోవఁ బనిచె బహుమానమునన్ 115

ఉ. ఆత్తఱి సవ్యసాచి దివిజావళిఁ జూచి ముదిం బ్రియంబు స
ొంపొత్తఁగ గంటినోము భువనోన్నతి సెందెఁ జనండు మీరు స
ద్వృత్తమనస్కులార యతివేగమునం బురుహూతుపాలికిన్
మత్తకరీంద్రుఁ దోడ్కొని క్రమంబున నమ్ములత్రోవ నిమ్ములన్.

చ. అని పలుకం బ్రమోదమున నయ్యమరానలికిం దివౌకసుల్
గని సురనాథుఁ గాంచినఁ బ్రసన్నత నొందె నతండు నంత న
ర్జునుఁ డొగి మున్ను కట్టినయిషుప్రకరోన్నతమార్గ మెల్లఁ దు
త్తునియలు గాఁగఁ జేసె విబుధుల్ మతి భీతి దలంగి మెచ్చఁగన్.

వ. అని చెప్పిన వైశంపాయనుం డిట్లని తలంచె. 119

సీ. విశ్వవిశ్వంభరాశాశ్వతోన్నతిజనుః
పాలనాంచిత ధనుఃపాణి చేతఁ
బ్రణతభూవరశిరోమణి గణవిస్ఫుర
త్ప్రభానులశాశ్వతపాద పీఠు చేతఁ
సురుచిర మృదువాక్య సుర కామినీమనో
మోహితస్పృహణీయ మూర్తి చేతఁ
జక్రవాళ విశాల శైలోన్నతస్థలీ
కేళీవిహార సత్కీర్తి చేతఁ
క్రీడిచేత గగనకీలిత దివ్యాస్త్ర
విరచితాధ్వకీర్తి సరణి చేత
నిఖిలలోకములకు నేత్రసుపర్వమై
యెంతయును జెలంగెఁ గంటినోము. 120

చ. నగవర యీ ప్రబంధము మనంబునఁ దత్పరత్వ బుద్ధిఁ గల్గి యె
వ్వరు పఠియించిన న్వినిన వ్రాసినవారికి నీప్సితార్థముల్
దొరకొను తోడుతోడులుగుడుపుత్రపౌత్రముల్ దోలఁ గన్ జిరాయువున్

స్థిరతర వైభవోన్నతియుఁ జెందుదు రర్థి ననేక కాలముల్.

వ. కమలభవాదినిర్జరనికాయకిరీటమణిప్రభావసంగమసంచితాం
ఘ్రిపద్మ భుజగప్రభుమండనమండితాంగదు
ర్ధమరిపుదైత్యనాయక విదారణ (కారణ) విశ్వకారణా
శమకరుణావిలోకన నిశాకర శేఖర పార్వతీశ్వరా.

మాలిని. అసదృశమదాంగా హారతారాకరంగా
మునిహృదయసురంగా మూర్తిబాహామహాంగా
ప్రసమదజనితాంగా భక్తి నిత్యప్రసంగా
ఘనకలుష విభంగా కంకణోద్యద్భుజంగా.

గద్య. ఇది శ్రీమద్ఘంటికా భైరవ ప్రసాదలబ్ధకలావిశేషధురీణ నమ
నయనాంగుళీ ఘంటానిధాన ప్రవీణ సమస్త కీట
వేషభాషానిర్మాణ కలియుగ యౌగంధరా య
ణాభిధాన బిరుద సుకవిజన స్తోత్రపాత్ర
అమృత నాథపుత్ర అమృతకవి త్రిపు
పురాంతక ప్రణీతంబైన యైరావత
చరిత్రంబునందు సర్వంబు
నేకాశ్వాసము.

ఐరావతీచరిత్రము సమాప్తము.

ల ఘు టీ క

---

1. పొలుపుగ=అందముగ, చక్కఁగ, భావము=మనస్సు, అలరఁగ=సంతోషింపగా.

2. వినయ సంభృతమానసుఁడై = అణఁకువను భరించిన మనస్సు గలవాఁడై.

3. ప్రకటితంబుగ=విశదముగ, సురపుంగవు=దేవతలలో శ్రేష్ఠుఁడైనవాని (ఇంద్రుని) దంతి=ఏనుఁగు, (ఐరావతము) చలంబు=పట్టుదల.

4. సురకరి=ఐరావతము.

6. మహార్ణవ=సముద్రములచే, ఆవృత = చుట్టఁబడిన, ధరిత్రీ మండలము=భూవలయము. అనఁగా భూలోకమంతయు, ఉద్ధతమానితుండు=గర్వితు(లగువీరు)లచే గౌరవింపఁదగినవాఁడు.

8. సుస్నిగ్ధ=మిక్కిలి నునుపైన, ప్రభా = కాంతి. ప్రతిమాన=సమానమగు, పింగళ=ఎఱ్ఱని, జటా=జడలయొక్క, మృగాజినము=జింక తోలు. కౌతూహల=వేడుకయొక్క.

9, కుశలము=క్షేమము, పునః...అభివందనము=మరల నమస్కారము వెలిగిచ్చి=ముకుళింపఁజేసి

10. భామ=స్త్రీ; కామితవస్తుప్రదము=కోరిన వస్తువు లిచ్చునది. మహిత=గొప్పదైన.

11. కులపవిత్ర=వంశమును పావనముచేయుదానా, అభ్ర, సింతా వశీమః= ఐరావతము.

13 అమరకరి=దేవతలయేనుగు,—ఐరావతము, కలధౌతము=వెండి

14. దివిజకరి=దేవతలయేనుగు. భూదివిజులు=భూమికి దేవతలు—బ్రాహ్మణులు.

16. మృత్తిక=మన్ను.

17. స్పృష్ట=గర్వించిన, జృంభమాణులై=లేగుచున్నవారై, ఆఖండలదంతి=ఇంద్రుని యేనుగు.

18. కళా, కుశలత్వము=విద్యలలో. నేర్పు, రాకా, సుధాకర=పున్నమచంద్రుని. ప్రభావంతము=కాంతిగలది, అవలంబంబులు=కుచ్చులు (వ్రేలాడునవి), రజతాచలంబు = వెండికొండ, అనుకరించుచు=పోలుచు,

19. స్నాతరై=స్నానముచేసినవారై, మేలి=శ్రేష్ఠములగు, మృగమద ఘనసార, మిళితమౌ=కస్తూరితోడను, పచ్చకర్పూరముతోను, గలసినవై. విలేపనములు=పూతలు, దామకములు=హారములు. మౌక్తికచ్ఛత్ర=ముత్యాల గొడుగులు, వేత్రహస్తులు=బెత్తములు హస్తమున గలవారు (చోపుదారులు)

20. అంచలము=పల్లకీ, సుబలకన్యక=గాంధారి.

22. విచ్ఛటాక్షులు = తాటియాకు చుట్టలు, పోగునాళ్లు=పట్టావతులను దారములు.

2 . కల్పభూజము=కల్పవృక్షము

26. చిమ్మడిపాటు=వ్యసనము. నిరంతర=ఎడతెగని.

28. శరసందోహము=బాణసమూహము. అక్షీణ = తక్కువకాని గీర్వాణాధీశ, సుతుండు=ఇంద్రుని, కొడుకు=అర్జునుఁడు.

29. బిబ్భచ్చుఁడు=అర్జునుఁడు (బీభత్సశబ్దభవము).

30. చిడుముడి=వ్యసనము.

31. అనిమిష=దేవతల. దంతి=ఏనుఁగు.

32. బడుగుతనము=దారిద్ర్యము.

33. బాష్ప పూర నయన=కన్నీళ్లతో నిండిన కన్నులుగలది. ప్రవిజృంభమాణ, మాన, చిత్తమాన్యుఁడు=రేగుచున్న కోపముతోఁ గూడిన మనస్సుచే గౌరవింపఁబడినవాఁడు.

37. అంభోజ ప్రభవాచ్యుతేశులు = (తామరలోఁ బుట్టినవాఁడు) బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు. మదీయ=నాయొక్క, స్ఫార=అతిశయముగల, దోర్గర్వ=భుజగర్వముయొక్క, సంరంభము=రేగుటయొక్క, ప్రక్రియ=రీతి, త్రిదశాంగనా=దేవతాస్త్రీలు, సురభి=కామధేనువు, జాతంబు=గుంపు, జంభారాతి=ఇంద్రునియొక్క.

38. అవలీల=చులకఁగా, శస్త్రసన్యాసము=ఆయుధములను వదలి పెట్టుట.

39. జ్యానాదము=అల్లెత్రాటిశబ్దము.

41. గోత్రధరాధరంబులు=కులపర్వతములు, సురజ్యేష్ఠుఁడు=బ్రహ్మ, (దేవతలలో పెద్ద).

42. శతమఖు=ఇంద్రుని, నిర్ఘాతపాతంబు=పిడుగుపడుట, ఉక్కు=పరాక్రమము, లగ్నంబు=అంటుకొన్నది. తింగుపడం=దీనము కాఁగా.

43. ధ్వస్తారిప్రకరుండు=నశింపఁజేయఁబడిన శత్రువుల సమూహము గలవాఁడు. పుత్తేరఁగా=పంపఁగా, హస్తి=ఏనుగు.

44. క్రోధకంపిత=కోపంబుచే వడఁకిన.

45. ఎత్తుగొనియె=ప్రయత్నించె.

46. ఆగడీఁడు=దుర్మార్గుఁడు.

47. జగద్విపరీతము=లోక స్వభావమునకు విరుద్ధమైనది.

47. వేళయ్యె=వేళయయ్యె (సంధయగుట లోపము)

48. గర్వాంధస్వాంతుఁడు = గర్వముచే గ్రుడ్డియగు మనస్సు కలవాఁడు, వప్ర=ప్రాకారములు, అట్టాలక=మేడలు. హర్మ్య = మేడల యిండ్లు, గాలించి=నీటిలో ముంచి;

52. స్తోమము=సమూహము, అహంకృత=గర్వించిన, వైరిసంఘకుండు=శత్రువులను, చక్కఁగా శిక్షించువాఁడు.

54. పరిమార్పంగలవాఁడై [illegible] సంగ్రామరంగంబు=యుద్ధభూమి, ప్రత్యర్థి, పృథ్వీశులు=శత్రువులగు, [illegible]
57. అగ్రజ=అన్నలు, అనుజ=తమ్ములు, [illegible]